# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 8.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 303 ‖ వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 6-29. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 2-33 వరకు. నక్షత్రం: భరణి పగలు 11-06 వరకు. వర్జ్యం: రాత్రి 9-53 నుంచి రాత్రి 11-20 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-56 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-39 నుంచి ఉదయం 9-28 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-09 నుంచి రాత్రి 11-56 వరకు. అమృతకాలం: ఉదయం 6-50 నుంచి ఉదయం 8-15 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




**పెద్ద నగరాల్లో లైంగిక దాడులు సహజమే**

కర్ణాటక కాంగ్రెస్ మంత్రి పరమేశ్వర వ్యాఖ్యలు

రాజీనామా చేయాలని ప్రతిపక్షం డిమాండ్

మంత్రి వ్యాఖ్యలు సిగ్గుచేటని నెటిజన్ల ఫైర్ › 7

భాగ్యనగరికి పశ్చిమాన.. అత్యంత విలువైన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో... కనీసం ఎకరా వంద కోట్లు పలికే చోట... కొలువైన హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల్లోకి...

ఎందుకు అర్ధరాత్రి వందలాది బుల్డోజర్లు దూసుకుపోయాయి?

ఎందుకు పచ్చని అడవి మీదకు యంత్రాలు దండయాత్ర చేశాయి?

ఎందుకు వేలాది పోలీసు బలగాలు దివారాత్రాలు మోహరించాయి?

ఎందుకు ఆడపిల్లలని కూడా చూడకుండా విద్యార్థులను ఈడ్చి పారేశాయి?

ఎందుకు కరకు ఖాకీల లాఠీలు పిల్లల వీపులపై వీరంగం వేశాయి?

ఎందుకు ఆ ప్రాంతం మొత్తాన్నీ బలగాలు అష్ట దిగ్బంధం చేశాయి?

ఉన్న జింకలు లేనే లేవని గుంట నక్కలు ఎందుకు అబద్ధాలు ఆడాయి?

భజన పత్రికలు రోజుకొకటి చొప్పున ఎందుకు అందంగా కథనాలు వండాయి?

400 ఎకరాలు ఇవ్వకుంటే మొత్తం వర్సిటీనే తరలిస్తామనే బ్లాక్‌మెయిలింగ్ లీకులు ఎందుకు జారీ అయ్యాయి?

ఎందుకు సర్కారీ పెద్దల నుంచి ఎకో పార్కు ముచ్చట అచ్చయింది?

ఏదేమైనా, ఎవరు అడ్డువచ్చినా, కోర్టులు కాదన్నా భూములను తీసుకునే తీరాలన్న పన్నాగం పోలీసు మోహరింపు రూపంలో ఎందుకు కనిపిస్తున్నది?








నమస్తే ప్రత్యేకం

హమారా సిటీ! హమారా వర్సిటీ!!

# హెచ్‌సీయూ భూములపైకి

# గద్దల్లా పెద్దలు!

## వేల కోట్ల బేరానికి గుంటనక్కల రాజకీయం

ఎందుకీ మంకుపట్టు? ఎందుకీ మొండితనం? ఎందుకీ ఆత్రం? ఏమిటీ చిత్రం!

అసలు సంగతి వర్సిటీ భూములది కాదు; దాని వెనక దాగిన వేల కోట్ల భూ తంత్రానిది!

అసలు విషయం రాష్ట్ర ఆర్థిక దుస్థితి కాదు; దాని వెనక దాగిన వేల కోట్ల అవినీతి కుట్రది!

అసలు వ్యవహారం ఖజానాను నింపడం కాదు; ఆ ముసుగులో వేల కోట్ల విలువైన వర్సిటీ భూములను అగ్గువకే, అంటే సగం ధరకే చేజిక్కించుకోవడం!

కేసీఆర్ ప్రభుత్వం హైకోర్టులో కొట్లాడి సాధించిన భూములపై రేవంత్ సర్కారు కన్నెందుకు పడింది? మొదలెందుకు కుదువ పెట్టింది? తర్వాతెందుకు అమ్మకానికి తెర తీసింది? లోపల ఏం జరిగింది? లోలోతుల్లో ఏముంది? అని నమస్తే తెలంగాణ ఆరా తీసినప్పుడు విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి? గత ఏడాది కాలంగా జరిగిన పరిణామాలు, సర్కారు తీసుకున్న నిర్ణయాలు, దొరికిన డాక్యుమెంట్లను పరిశీలిస్తే దీని వెనక వేల కోట్ల కుట్ర బయటపడింది. అదేమిటి? ఎట్లా చేశారు? అన్న సవివర కథనం 'నమస్తే తెలంగాణ' పాఠకులకు ప్రత్యేకం!

(సూత్రధారులెవరు? పాత్రధారులెవరు? పై నుంచి కథ నడుపుతున్నదెవరు?... రేపటి సంచికలో)

- ఎకరం 75 కోట్లుగా పేర్కొంటూ తొలుత జీవో 54
- బీఆర్ఎస్ హయాంలో కోకాపేటలో ఎకరా వంద కోట్లు!
- ఇదే విషయాన్ని పొందుపరిచి అధికారుల ఉత్తర్వులు
- 5 నెలల్లోనే ఎకరాకు 23 కోట్లు తగ్గిస్తూ కొత్త నివేదిక
- 'పరీక్షరావు పన్సె-రావు అసోసియేట్స్'తో తయారీ
- 30 వేల కోట్ల విలువ రూ.20 వేల కోట్లకు కుదింపు
- 5 దఫాలుగా 400 ఎకరాల వేలానికి రంగం సిద్ధం
- ముందస్తు ప్రణాళిక ప్రకారమే భూమి విలువలో కోత
- అదే అదనుగా చేజిక్కించుకునేందుకు పెద్దల ఎత్తుగడ
- మొదట 100 ఎకరాలను సగం ధరకే కొట్టేసే యత్నం

## 400 ఎకరాల అమ్మకం వెనుక భారీ స్కెచ్

## ధర నిర్ధారణలోనే రూ.10 వేల కోట్ల స్కాం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ) : హెచ్‌సీయూ భూములను దాటి దాదాపు ఏడెనిమిది కిలోమీటర్ల అవతల ఉన్న కోకాపేటలోని నియోపొలిస్ భూములే బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన బహిరంగ వేలంలో ఎకరాకు రూ.100 కోట్ల ధర పలికాయి. మరి ఐటీ కారిడార్‌లో అత్యంత విలువైన కీలక ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు ఆనుకొని ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములకు రూపాయి ఎక్కువే పలకాలిగాని తక్కువ ధరకే అమ్మేందుకు స్కెచ్ ఎవరు వేశారు? అసలు రేవంత్ సర్కారు అంత అగ్గువకు భూములను తెగనమ్మాలని చూడడం వెనక మతలబు ఏమైనా ఉన్నదా? అంటే అన్ని వైపుల నుంచీ 'అవును' అన్న సమాధానమే వస్తున్నది. పక్కా ప్రణాళిక ప్రకారమే అధికారికంగా ఆ భూముల ధర తగ్గించి అగ్గువకు వేలం వేసేందుకు భారీ స్కెచ్ వేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకటీ అరా కాదు! కనిష్ఠంగా దీని వెనక సుమారు రూ.10 వేల కోట్ల స్కాం దాగి ఉన్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా మనం ఏదైనా వ్యవసాయ భూమినిగాని, ప్లాటుగాని అమ్మాలనుకుంటే ఏం చేస్తాం? బహిరంగ 2వ పేజీలో

*కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన కోకాపేట (నియోపొలిస్) భూముల వేలంలో పలికిన ఎకరా వంద కోట్ల ధరను, ఇటీవల పరిసర గ్రామాల్లో జరిగిన ప్రభుత్వ వేలం పాటలను పరిగణనలోకి తీసుకుని వర్సిటీ భూములకు బేస్ ప్రైస్‌ని రూ.75 కోట్లుగా ఖరారు చేసినట్టు అధికారులు జీవోలో పేర్కొన్న దృశ్యం.*




*పక్కనే కోకాపేటలో ప్రభుత్వం నిర్వహించిన అధికారిక వేలంలోనే, రాళ్లు రప్పలతో నిండిన భూమే, ఎకరా వంద కోట్లకు అమ్ముడు పోయింది. అత్యంత సుందరమైన, ప్లెయిన్ ల్యాండ్‌గా ఉన్న వర్సిటీ భూమి మాత్రం ఎకరా 52 కోట్లేనట. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, నివాసితులు, ఇటీవల జరిగిన క్రయ విక్రయాల నుంచి ఆరా తీసి 50-55 కోట్లుగా నిర్ధారించామని వాల్యుయేషన్ రిపోర్టులో పేర్కొన్నారు. భూముల ధరకు ప్రాతిపదిక అంతకుముందు జరిగిన లావాదేవీ మాత్రమేనన్నది జీవోలో ఉండగా, ఈ రిపోర్టు తయారు చేసిన వారికిగానీ, ప్రభుత్వ పెద్దలకు గానీ కోకాపేట వందకోట్లు ఎందుకు కనిపించలేదు? అధికారులు నిర్ధారించిన ధర అకస్మాత్తుగా, అడ్డగోలుగా ఎకరా రూ.23 కోట్లు ఎందుకు తగ్గిపోయింది?*



## న్యాయస్థానాలపైనే 'చెత్త' పలుకులా?

ప్రత్యేక వ్యాసం వేదిక పేజీలో..



## మన్నె క్రిశాంక్‌కు మళ్లీ నోటీసులు

9,10 తేదీల్లో విచారణకు రావాలి

గచ్చిబౌలి పోలీసుల తాఖీదు › 6

లీగల్‌గా ఎదుర్కొంటా : క్రిశాంక్

## జీబీ లింక్ డీపీఆర్ ఇవ్వండి

ప్రాజెక్టుకు ఇప్పటికే వెయ్యి కోట్ల ఖర్చు

రోజుకు 40వేల క్యూసెక్కుల తరలింపునకు పనులు › 10

అయినా సమాచారం ఎందుకివ్వరు?

జీఆర్ఎంబీని నిలదీసిన తెలంగాణ






# 6 నుంచి ఆర్టీసీ సమ్మె

## కాంగ్రెస్ సర్కారుకు ఆర్టీసీ కార్మిక జేఏసీ అల్టిమేటం

- నోటీసుపై స్పందించని ప్రభుత్వం, యాజమాన్యం
- లేబర్ కమిషన్ చర్చలకు యాజమాన్యం డుమ్మా
- సమ్మెను ఖరారు చేస్తూ కార్మిక జేఏసీ నిర్ణయం
- అన్ని సంఘాలు తమతో కలిసి రావాలని విజ్ఞప్తి
- ఉద్రిక్తంగా మారిన 'చలో లేబర్ ఆఫీస్' కార్యక్రమం
- కొన్ని జిల్లాల్లో కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగుల అరెస్టు



హైదరాబాద్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. వచ్చేనెల 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె చేయనున్నట్టు ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ వెల్లడించింది. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 27న ఇచ్చిన సమ్మె నోటీసుపై సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం, లేబర్ కమిషనర్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో సోమవారం 'చలో లేబర్ కమిషనర్ ఆఫీస్' చేపట్టామని జేఏసీ నేతలు తెలిపారు. అయినప్పటికీ ఆర్టీసీ యాజమాన్యంలో ఎలాంటి స్పందన లేకపోవడంతో మే నెల 6 నుంచి › 10వ పేజీలో

## చర్చలకు రండి!

- ఉద్యోగుల పోరాటానికి దిగొచ్చిన సర్కారు
- 12న చర్చలకు ఉద్యోగ సంఘాలకు పిలుపు
- ప్రభుత్వం ముందు జేఏసీ 57 డిమాండ్లు
- భట్టి చాంబర్ వద్ద జేఏసీ నేతకు అవమానం
- జగదీశ్వర్‌ను చెయ్యిపట్టి లాగిన సిబ్బంది
- భద్రతాసిబ్బందిపై ఉద్యోగ సంఘాల ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): వందలసార్లు వినతిపత్రాలిచ్చినా.. ఆఫీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కానీ ఉద్యమబాట పట్టగానే సర్కారులో కదలిక వచ్చింది. రోడ్డెక్కుతామనగానే చర్చలకు రమ్మంటూ పిలుపొచ్చింది. ఉద్యోగ సంఘాల జేఏసీ హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 12న చర్చలకు రమ్మంటూ జేఏసీ నేతలను సర్కారు › 10వ పేజీలో




## తెలంగాణ కంటే ఆఫ్ఘనిస్థానే నయం

# రాష్ట్రంలో పనిచేసే పరిస్థితి లేదు



- ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో రూ.220 కోట్లు
- సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితి మాది
- బిల్లులు రాక దీక్షలు చేయాల్సి వస్తున్నది
- క్లియర్ చేయకుంటే కాంట్రాక్టులు ఆపేస్తం
- బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధుల ధ్వజం

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 7: 'ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశంలోనైనా కాంట్రాక్టర్లు సులువుగా పనిచేసుకుంటరు.. రాష్ట్రంలో మాత్రం ఆ పరిస్థితి లేదు' అంటూ బీఏఐ (బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ప్రతినిధులు వాపోయారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని, ఇప్పటికైనా క్లియర్ చేయకుంటే అన్ని కాంట్రాక్టు పనులను నిలిపివేస్తామని, తేదీని త్వరలోనే ప్రకటిస్తామని హెచ్చరించారు. కొండాపూర్‌లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చర్ క్లబ్‌లో సోమవారం బీఏఐ తెలంగాణ శాఖ కమిటీ, వివిధ సెంట్రల్ కమిటీల కొత్త చైర్మన్లను ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఏఐ మాజీ అధ్యక్షుడు సీనయ్య, ఉపాధ్యక్షుడు ఎస్‌ఎన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న రూ.220 కోట్ల బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ › 6వ పేజీలో



# ముందు సాఫ్.. తర్వాత సఫా!

- ఏడాదిన్నరగా దేవునూరు అడవుల కబ్జా
- వందల ఎకరాల్లో అక్రమార్కుల పాగా
- ఇప్పటికే భారీగా వెలసిన ఫాంహౌస్‌లు
- అక్రమార్కులకు రెవెన్యూశాఖ వత్తాసు
- చేష్టలుడిగి చూస్తున్న అటవీ అధికారులు

వరంగల్, ఏప్రిల్ 7(నమస్తే తెలంగాణ ప్రతినిధి): ప్రకృతి అందాలకు నిలయంగా ఉన్న దేవునూరు ఇనుపరాతి గుట్ట అడవుల అభివృద్ధిని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం దాని ఆక్రమణల విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. జీవ వైవిధ్య సంపదతో నిండి ఉన్న దేవునూరు అటవీ ప్రాంతంతో ఏడాదిన్నరగా కబ్జాలు పెరుగుతున్నాయి. కబ్జాలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ శాఖ చోద్యం చూస్తున్నది. రెవెన్యూ › 2వ పేజీలో

## పరదాలకూ పైసల్లేవ్!

- వానొస్తే వడ్లపై కప్పేందుకు టార్పాలిన్లు కరువు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల కొరత
- వేయింగ్, తేమ మిషన్ల కొనుగోలుకు నిధుల లేమి

పాత బకాయిలే రూ.80 కోట్లకు పైగా పెండింగ్ › 3

# బ్లాక్ మండే

## ట్రంప్ సృష్టించిన బీభత్సానికి కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

### వెంటాడిన వాణిజ్య యుద్ధం, ఆర్థిక మందగమనం భయాలు

**ఒక్కరోజే సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు క్షీణత**

స్టాక్ మార్కెట్లలో నష్టాలు ఏరులై పారాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరతీసిన ప్రతీకార సుంకాలు.. సోమవారం భారత్‌సహా ప్రధాన ఆసియా దేశాల మార్కెట్లను బలితీసుకున్నాయి. ఇప్పటికే ఐరోపా, అమెరికా మార్కెట్లు టారిఫ్‌ల దెబ్బకు కుదేలైపోగా.. వరుస నష్టాలతో మదుపరులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపద ఆవిరైపోయింది. అగ్రరాజ్యం దూకుడుకు దీటుగా చైనా, మరికొన్ని దేశాలు స్పందిస్తున్నాయి. దీంతో ఈక్విటీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు పతనమైపోయాయి. ఆ రంగం.. ఈ రంగం అన్న తేడా లేకుండా అన్ని రంగాల షేర్లు నష్టాలకే పరిమితమైపోయాయి. › 8



## సామాన్యుడిపై గ్యాస్ బండ

డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 వడ్డింపు

ఉజ్వల స్కీమ్ లబ్ధిదార్లకూ దక్కని మినహాయింపు › 7

## మోదీ సర్కారు దొంగ దెబ్బ



ప్రజలకు తగ్గాల్సిన పెట్రోల్ ధర సర్కారు ఖాతాలోకి

లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ రూ. 2 పెంపు